సుసంపన్నమూ, అనూచానమూనైన తెలుగుజాతి సాహితీ వారసత్వం

ప్రాచీన కవిపండితుల కవిత్వ సంగ్రహ సమీక్ష

దక్షిణాదిని వ్యాప్తిలో నున్న ప్రధానమైన భాషలలో తెలుగుఒకటి. క్రీస్తుశకము ప్రారంభములోనే తెలుగు ప్రత్యేక భాషగా వర్ధిల్లి, మంచి ప్రాభవములో ఉండేనని చెప్పుటకు శాసనముల రూపములో ప్రమాణము విశేషముగా నున్నను, తెలుగులో ప్రప్రథమ కావ్యము 11 వ వత్సరాల ప్రారంభ కాలమున వెలువడినదనియే చెప్పవలయును. తెలుగు భాషలో వెలసిన ఈ ఆదికావ్యము తూర్పు చాళుక్య వంశకర్తయైన రాజరాజ నరేంద్రుని ఆస్థానకవి నన్నయ రచించిన మహాభారతానువాదము. ఇది చంపూ కావ్యము. చంపువులనగా గద్య, పద్య సమ్మిశ్రితమైనది అని అర్థము. కాని, నన్నయ భారతానువాదములో పద్యములు పాలెక్కువ. ఇక, నన్నయ నడపించిన పద్యముల ధోరణి హృద్యమగుటచే, ఇదే ఆది కావ్యమని నమ్ముట కష్టము. నన్నయ భట్టారకుడు ఆంధ్రశబ్ద చింతామణి గ్రంథకర్తగా పేరుగన్న వయ్యాకరణి కూడ. అయినను ఒక భాషకు వ్యాకరణము రచించుట అన్న అంతకు పూర్వమే ఆ భాషలక్ష్య లక్షణాన్వయమునకు అనువుగా అభివృద్ధి చెంది యుండవలెననుట నిర్వివాదాంశము. అట్లయిన, నన్నయకు పూర్వముండిన సుందరాంధ్ర వాఙ్మయ సంపద ఏమైనట్లు? దీనికి కిమనము చెప్పగల సమాధానము ఒక్కటే. నన్నయకుపూర్వము వెలసిన తెలుగుసాహిత్యమంతయు బౌద్ధ, జైన మతప్రధాన వాఙ్మయమై ఉండవచ్చును. అది అంతయు తరువాత వచ్చిన వేద మత పునరుద్ధరణ ప్రాభవమునకు లోనై బ్రాహ్మణులకే వైచేయి అగుటతో బ్రాహ్మణ మత పక్షపాతులచే ధ్వంసము చేయబడి యుండును. క్రీ శ. 11 వ శతాబ్దమునకు పూర్వము ఆంధ్రదేశమును పరిపాలించిన ప్రభువులు బౌద్ధ, జైన మతావలంబులైనట్లు చెప్పుటకు ఎట్టి సందేహమును లేదు. శాతవాహన సామ్రాట్టులు బౌద్ధధర్మ పక్షపాతులను, పరిరక్షకులును. ధాన్యకటకము, అమరావతి ఆనాడు ప్రపంచ ప్రసిద్ధి నందిన బౌద్ధ విద్యాపీఠములు. ప్రపంచపు మన్నలందిన అమరావతి శిల్ప సంపద పూర్తిగా బౌద్ధ సంప్రదాయమునకు చెందినదే. పరమహంస, పరిప్రాట్ కాచార్యులై బౌద్ధకుల గురువుగా ప్రఖ్యాతులైన ఆచార్య నాగార్జునుడు నెట్టినది ఆంధ్రదేశము. అందుచేత బౌద్ధ, జైన మత ప్రాబల్యమునకు లోనైన ఉత్తమ వాఙ్మయ మెంతయో ఉండి యుండును గాని, అదియంతయు యత్న పూర్వకముగ నాశనము చేయబడెను. ఆ దినములలో దేశ భాషలకన్న సంస్కృతభాషలకు మిన్నయైన గౌరవస్థాన ముండి యుండును. ఇటలీలో డాంటే మహాకవి "డివైన్ కామెడీ" అను గ్రంథమును మాతృ భాషలో రచించుటకు పూర్వము ఇటాలియను కవులందరు లాటిన్ భాషలోనే గ్రంథ రచన సాగించినట్లు, ఆ నాటి తెలుగు పండితులు అందరు మాతృభాషలో కవన మల్లుట న్యూనతగా భావించి, తమ కావ్య వ్యాసమునంతయు సంస్కృత, ప్రాకృత భాషలలోనే సగర్వముగా సాగించెడి వారు. ఇక నన్నయ అన్నయో, తెలుగులో మహాభారత సంహితా రచనకు పూనుకొనుట ఒకానొక నిర్దిష్ట ప్రయోజన సాధనకే అనవలయును. అది వేదమతమును పునరుద్ధరించి, దానిని తిరిగి బహుళ వ్యాప్తిలోనికి తెచ్చుట.

నన్నయ వ్రాసిన మహాభారతం అనువాదం అనడం సమంజసం కాదు. ఇదే కాదు, తెలుగులో రచించబడిన ఏ పురాణమూ సంస్కృతము దానికి మక్కికిమక్కీ అనువాదము కాదు. నన్నయ భట్టారకుడు ఆది సభా పర్వములను, అరణ్య పర్వములో సగభాగాన్ని మాత్రమే రచించెను. ఆయన ప్రయోగించిన పర్వములన్నియు సంస్కృత పదములే అయితే, ఆయన శైలి తెలుగుభాషకు చెందినదే.

మహాభారత కావ్యరచనను కొనసాగించే కార్యక్రమాన్ని 13 వ శతాబ్దంలో తిక్కన ప్రారంభించిరి.

ఆయన మహాకవే కాదు. మహాయోధుడూ, రాజనీతి ధురంధరుడూ కూడాను. కవితలో అయితే నేం, కన్నవలో అయితే నేం, ఆయన రచన వ్యాస మహర్షి మూలికి రచనకే మించినది. తిక్కనగారి భాషా ప్రావీణ్యమునకు ఆయన వృత్తములే గొప్ప నిదర్శనం. తెలుగు, సంస్కృతం— ఈ రెండు భాషల్లోనూ ఆయనసమాన పాండిత్యము సంపాదించాడు. కవిబ్రహ్మ అను బిరుదు ఆయనకు ఎంతో తగినది.

అయితే, నన్నయ వ్రాయకుండా వదిలిపెట్టిన యరణ్యపర్వమును తిక్కన పూర్తిచేయలేదు. తిక్కన అనంతరం 14 వ శతాబ్ద ప్రారంభంలో ఎర్రాప్రగడ ఆపర్వరచనను పూర్తిచేశాడు. ఆయన యింకను అనేక కావ్యములను వ్రాసి, ప్రబంధ పరమేశ్వరుడనుపేర ప్రసిద్ధికెక్కిరి. మహాభారత కావ్యమును తెలుగుభాషలో రచించిన యీ ముగ్గురుకవులూ కవిత్రయంగా పేరొందిరి. పాండిత్యమూ, కవిత్వములమేలు కలయికతో వీరు ముగ్గురూ తెలుగు సాహిత్య ప్రపంచములో ఒక నూతన సాంప్రదాయమును నెలకొల్పిరి.

వీరశైవమత వాఙ్మయం

వేద మత సంప్రదాయములకు కొంచెము భిన్నమైన వీరశైవ మతము 12 వ శతాబ్దిలో వ్యాప్తిచెందెను. ఈ ఉద్యమమునకు బసవ కవినాయకుడు.

శ్రీ వి. రాజమన్నార్

9 వ శతాబ్దములో యీ మతమునకు చెందిన రచనలే వెలువడెను. ఈ రచనలలో పాల్కురికి సోమనాథకృతమైన బసవపురాణమూ, పండితారాధ్య చరిత్ర ముఖ్యమైనవి. ఇవి ద్విపద కావ్యములు కాన్నూల, మత్తేభవృత్తములు వలె కాక యీ ద్విపదలు సామాన్యులకు సుబోధకములుగా నుండును.

ఆ శతాబ్దమునకు చెందిన మరి యిద్దరు కవులను పేర్కొనవలసి ఉన్నది. వీరిలోనన్నెచోడుడు ఒకరు. ఈయన కాళిదాస విరచితమైన కుమార సంభవమును ఆంధ్రీకరించిరి. ఈయన పదప్రయోగములలోనూ, వ్యాకరణములోనూ పాత సంప్రదాయములను అంతగా పాటించలేదు. కొంతమంది పండితులు యీయన నన్నయకు పూర్వపువారని అందురు. అయితే నేను వారితో ఏకీభవించుటలేదు. ఇక రెండవవారు నాచన సోమనాథుడు. ఈయన ఉత్తర హరివంశ మనే కావ్యమును రచించెను.

రంగనాథ రామాయణము అను ద్విపద కావ్యము 13 వ శతాబ్దములోను, భాస్కర రామాయణము అనే చంపూ కావ్యము 14 వ శతాబ్దములోనూ రచింపబడినవి.

మహాకవిద్వయము

15 వ శతాబ్దములో తెలుగు వాఙ్మయ ప్రపంచమున ప్రఖ్యాతి చెందిన ఇద్దరు కవులు వున్నారు. వీరు శ్రీనాథుడు, పోతన. వారు సమకాలీనులే. వారిద్దరూ బంధువులని కూడా కొన్ని కథలున్నవి. అయితే విషయము నిరూపించుటకు చారిత్రాత్మకమైన ప్రమాణములేమియు లేవు. ఉభయులూ ప్రథమశ్రేణికి చెందిన మహాకవులే అయినప్పటికీ, "వీరలో" కాన వచ్చినంతగా వైవిధ్యం మరే యిద్దరిలోనూ కనపడదు. శ్రీనాథుడు అచ్చమైన ఆస్థానకవి. ఆయన రాజదర్బారులలో వైభవోపేతమైన సుఖమయ జీవనానికి అలవాటు పడినవాడు. దాని అకస్మాత్తుగా కోల్పోయినవాడు. ఆయన రాజాధిరాజుల సరసను కూర్చుండి హేనుపాత్రార్హము భుజించినాడు. శ్రీనాథుడనగానే రత్నాభరణ భూషితాంగుడై పీతాంబర ధారియై పల్యంకికారూఢుడై ధాటీ సమాటీక సాటోపమున గాంగ నిష్ఠుర వేగంతో ఒకకవిత చెప్పే మహాకవి మనకు గోచరించును. ఆయన మహారాజు ఆస్థానములో దీనారటంకముల తీర్థపూడి కనకాభిషేక మహాగౌరవము పొందినాడు. ఆయన కవిత్వము అపూర్వమైనది. అద్భుతమైనది. ఆయన సంస్కృత భాషా పాండిత్యము అనన్యమైనది. అద్భుతమైనది. తన సంస్కృత భాషా పైదుష్యమును ప్రదర్శించుట కొరకు ఆయన పిద్వదౌషధమని పేరుగాంచిన శ్రీ హర్షుని నైషధ మహాకావ్యాన్ని ఆంధ్రీకరించెను. దానితోబాటు శివలీలలను అభివర్ణించి హరవిలాస, వీరఖండ మహాకావ్యములను రచించెను. ఇవియేగాక మరి రెండు కావ్యములను కూడ యీయనయే రచించెనని ప్రతీతి. అయితే, ఇవి శ్రీనాథకవి కృతములా, కావా అను విషయమై యీ నాటికీ సాహిత్యలోకమున వాదోపవాదములు జరుగుచున్నవి. అందులో ఒక దానిపేరు "క్రీడాభిరామము". ప్రపంచంలో ఏ భాషకైనను వన్నెతేల అన్నట్టు పద్యరత్నముల సంపుటి యిది. ఇందులో దేనికది మౌలికమైన ఆదిముత్యం. రసరూపకములలో ఒకటైన 'వధ' లక్షణములు దీనికి చాలనున్నవి. నిజమునకు యిది పద్యకావ్యమే గాని, దృశ్యకావ్యము కానేకాదు. నేటి హైదరాబాదురాష్ట్రములో వరంగల్ నగరంలో ఒక రాజు జీవితము ఇందు వర్ణింపబడినది. ఇందులో మనకు అచ్చటి జీవితమంతయూ కళ్ళకు కట్టినట్టు కన్పడుతుంది. అందులోని దృశ్యములన్నియు చాలవరకు బహిరంగ దృశ్యములే. ఇందులో ఆయన కోడి పందెములను గురించి వర్ణించిన తీరు నిరుపమానమైనది. పైగా వివిధ వృత్తులకు చెందిన, వివిధ వర్ణములకు చెందిన అంగనల రూపురేఖలను ఆపాదమస్తకం చవులూరునట్లు వర్ణించుచు, శ్రీనాథ మహాకవి ప్రదర్శించిన నైపుణ్యం వర్ణనాతీతమైనది అని చెప్పవలెను. 15 వ శతాబ్దినాటి దక్షిణ భారతీయ సాంఘిక జీవిత విలాస విశేషములను ప్రదర్శించు మణిదర్పణము. యీ పద్య కావ్యము. శ్రీనాథ మహాకవిచే రచియింపబడినదిగా ప్రసిద్ధికెక్కిన మరొక మహాకావ్యము పలనాటి వీరచరిత్ర. ఇది చారిత్రిక కావ్యము. ఇది కరుణ, వీరరస స్ఫోరకమైన ద్విపద కావ్యము.

తమ ఉనికిచే, మనికిచే, ప్రతిభచే, తెలుగు కవితారంగమును తేజోవంతము చేసిన మహనీయ మనీషులలో శ్రీనాథుడటు, పోతనయటు శ్రీనాథ మహాకవి ఐహిక భోగములను ఆశించగా, సహజ కవితా విలాసుడైన పోతనామాత్యుడు ఇహ సుఖములను రోసి ఆముష్మిక సుఖములకే ప్రాధాన్య మిచ్చినవారు. ఆంధ్ర మహాభాగవతమును అంకిత మీయవలసినదని సర్వజ్ఞసింగ భూపాలుడు ఎంత ఒత్తిడి చేసినప్పటికిని లెక్కచేయక, "ఇమ్మనుజేశ్వరాధములకిచ్చి, పురంబులు, వాహనంబులన్ సొమ్ములు కొన్ని పుచ్చుకొని, సాక్షి, శరీరము వాయ కాలుచే సమ్మెట పోటులందడక సమ్మతితో శ్రీహరి కిచ్చి"న పరమ భాగవతోత్తముడు బమ్మెర పోతనామాత్యుడు. ఆయన తనకృతిని కాకుత్స్థ వంశోద్భవుడూ, శ్రీకంఠ చాపఖండన యశోవిశాలుడైన రాయ నృపాలున కిచ్చి, జగద్ధితముగా వ్యవహరించినవాడు. ఈ రచనకు ప్రేరణ, ప్రోత్సాహమూ, స్వయం రామభద్రునిదేనని, తాను నిమిత్త మాత్రుడేనని "పలికెడిది భాగవతమట, పలికించెడివాడు రామభద్రుండట, నే పలికిన భవహర మగునట, కాన పలికెద వేరొండు గాథ పలుకగనేలా" అని వినయముట్టిపడవచించెను. ఆదికివి నన్నయ భారత సంహితాంధ్రీకరణం కలిపోతన కృత ఆంధ్ర మహాభాగవతముకూడా సంస్కృతమూలమునకు ప్రతిపదానువాదము కాదు. అసలుకన్న ఆసూత్రగ్రంథము పెద్దది. సంస్కృతమూలములో లేని పెక్కు వర్ణనలూ, అనువాదములూ కోకొల్లలు. పోతన మహాకవి లేఖిని ప్రదర్శించిన భక్తి మాధుర్యము వ్యాసుడు రచించిన మూలకావ్యమున మందున్నదైన కానరాదు. "బాల రసాల సాల నవపల్లవ కోమలమై" "మందార మకరంద మాధుర్య ధుర్యమైన సుందరసువృత్తి ములకు కాణాచి, పోతనామాత్యుని శైలి. రసుకనే తెలుగునాట పోతన పద్యములు కనీసము ఒకటి రెండు కంఠతః రాని వారు లేనేలేరు. ఈ నాటికిన్నీ పలయోవృద్ధులైనవారు ఆంధ్ర మహాభాగవతములోని గజేంద్రమోక్షము, ప్రహ్లాద చరిత్ర, రుక్మిణీ కళ్యాణము వంటి ఉపాఖ్యానములలో మధుర భావము స్వయముగా మహాకవి. ప్రౌఢి మలో, శైలిలో, కథా సంవిధానములో నారికేళ పాకమున లేఖినిని నడిపించిన యీ పండిత ప్రభువు ప్రసిద్ధికు జయపతాక అముక్త మాల్యద. ఇది విష్ణు చిత్తీయ నామాంతర ఖ్యాతము కూడా. ఇది వైష్ణవ భక్తులలో అగ్రగణ్యులైన అళ్వార్ల కోవకు చెందిన విష్ణుచిత్తుని దివ్యగాథ. అండాళ్ ఆయన అనుంగు పెంపుడు కూతురు. సాహితీ ప్రియుం భావుకుడూ, సాహితీ వల్లభుడూ, స్వయముగా సాహిత్య చక్రవర్తి అయిన కృష్ణదేవరాయ నరపతి వైష్ణవ మతావలంబి అగుట ఆళ్వారులలో అగ్రగణ్యుడైన విష్ణుచిత్త స్వామి జీవితగాథ ఆయన రచించిన అమర కావ్యమునకు ఇతివృత్తముగా అమరుటలో అబ్బురము లేదు కదా. అడుగడుగున సుందరసువృత్తి సమాలంకృతమైన కవితను వృత్తించగలిగిన ప్రజ్ఞాశాలి. అలంకారశాస్త్ర నిష్ణాతుడుకదా. శైలి కొంత కఠినమైనదేమి, మూలాన్వయముండినదేమి, ప్రతి పద్యమునూ ఇక్షు ఖండమువలె రసపూర్ణము. పరిశ్రమైకానుభూతి కృత్యము.

ఈ యుగప్రాభవము పూర్తోక్తి మహాకవులకే పరిమితమైపోలేదు. ఈ కోవకు చెందినవారు మరి కొందరున్నారు. వీరిలో అవశ్యము పేర్కొనదగిన మరొక మహాకవి కుమార గూడూరి. గొప్ప శివభక్తుడు. ఆయన రచించిన కాశీమహాక్షేత్రేశ్వర మహాత్మ్యము అతులిత మాధురీ మహిమాన్వితమైనదని అందరి ప్రశంసలను పొందినది. ధారాశుద్ధికీ, సౌకుమార్యమునకూ లక్ష్యప్రాయమైనది. ఈయన కవితే తెలుగు వాఙ్మయపురాసౌభవ సమీక్షకులందరూ ప్రశంసాపూర్వకంగా ప్రస్తావించితీరవలసినదే. మరొక మహాకవి తెనాలి రామకృష్ణుడు. ఈయన రచించిన పాండురంగ మహాత్మ్యము, కథాకథన చాతురికీ, పద గుంఫనకూ నికషోపలమై తెలుగు పంచ కావ్యములలో మొకటిగా వన్నెకెక్కినది. అయితే, ఉద్ధరాదిని వీర బయలువెడలె, దక్షిణాదిని వికట కవితా విలసల్లిత తెనాలి రామండూ, రామకృష్ణకవీ ఏక వ్యక్తిమాత్రులా, కాక భిన్నులా అన్న వివాదము యీనాటిదికాదు. ఇందులో ఇదమిద్ధమని తేల్చి చెప్పడం కష్టము. పాండురంగ విభుని పదగుంఫనకు ప్రతీతమైన యీ ప్రబంధము భక్తి రస ప్రధానమైనది. పద గుంఫనకూ, బిగువైన పద్యరచనకూ రామకృష్ణుని కవిత కాణాచి. తమ ప్రతిభా రీతులచేత ఆంధ్రసాహిత్యాకాశ వీథిలో వెలుగులు విరజిమ్ముతూండే యీ మహాకవుల కోవకుచెందిన మనుషులు మరి యిద్దరు వున్నారు. వీరిలో తొలుత పేర్కొనదగినవాడు కళాప్రపూర్ణోదయ కారుడైన పింగళి సూరనార్యుడు.

(మిగతా 6వ పేజీలో)

శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

సుప్రసిద్ధులయిన తెలుగు కథా రచయిత. సునిశితమైన పరిశీలనా, దానిని వ్యక్తీకరించగల నేర్పూ వున్నవారు. సంభాషణలను నడపడంలో అద్భుతమైన సామర్థ్యంవుంది

విశాలాంధ్ర

అర్ధరాత్రి

శ్రీ కడియాల భాస్కరరావు

అర్ధరాత్రి - నల్లని తెరలు దింపిన కూడికలో తప్పులు నేస్తే తప్పేవాడు పాసయ్యి, పాసయ్యేవాడు తప్పుతున్న గమ్మత్తు.

నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ వెడుతున్న లారీ. లారీ క్రింద పడి నలిగిపోతున్న

కొన్ని కొన్ని పాములూ
చిన్న చిన్న తీగలూ

అంతరార్థ్రి గాఢమైన నిద్రలో:

అందమైన అబ్బాయికి వచ్చిన సుందరమైన స్వప్నం. ఆ అబ్బాయి పారిస్‌లో అమ్మాయిలతో బాల్ రూమ్ డాన్సింగ్ చేస్తుండగా;

హఠాత్తుగా మెలుకువ వచ్చి కళ్ళముందు నుంచున్న విరిగిన పేకముక్కల మేడ.

అసంతృప్తిగా ఆవులిస్తూపడుకున్న అమాయకుడు.

సన్నటి, చక్కటి చీకటిసందులో. లచ్చికి యివ్వబోయే నగను ఎన్నిక చేసుకొంటున్న నరసిగాడు.

మిగతాలి దాచేతీరులు శోధిస్తున్న వెంకడు.

కనీడలు కదులుతున్న చప్పుడు.

ఆ చప్పుడుకే భయపడుతున్న దారులు.

జీవించటంకోసం పెనుకేదారులు.

రాజుగారి రక్తం పీల్చుకునే నల్లి. మరో రాజ్యాన్ని జయించేందుకు పన్నాగం వేస్తున్న మంత్రి.

పగలంతా తిరిగిన పైళ్ళను మళ్ళీ చూస్తున్న గుమస్తా - వంటిది బావుకునని ఏడ్వడం.

అబ్బ - పిల్లలూ-ఎట్లా బతికేదీ అని ఆవిడ విసుగు.

నాన్నగారూ 'డాక్టర్'కిఅంటున్న బాబిగాడు.

'ఇంక చాలిద్దురూ భాగవతం' అంటున్నది యిల్లాలు.

అన్నీ చెప్తున్న గుమస్తా బుజం వంపు.

ఆ అర్ధరాత్రిలో:

కలం విదిలించుకుంటూ వ్రాసుకొంటున్న కవి.

సకలలోకాన్నిగురించి వ్రాస్తున్న పెద్ద పెద్ద గ్రంథాలలో వుండబోయే విషయాలకు నగిషీలు చెక్కుకుంటూ నకిలీలు వ్రాసుకుంటున్న అర్భకుడు.

అతని మస్తిష్కంలో అనేకానేకమయిన పూలూలు. వాట్లో అవి పోట్లాడుకుంటాయి. యుద్ధం వస్తుంది కవిగారు నిస్పృహతో వైకి చూస్తూ వుంటారు. గెలిచిన భావం చిన్నాలాసంతో పెన్నులోంచి పరుగెత్తుకొని వచ్చి కాగితంమీద మూర్ఛపోతుంది

అదే అంధకార బంధురమైన అర్ధరాత్రిలో.

దివ్యంగా వెలుగొందుతున్న జ్యోతి.

ప్రపంచంలో మరోచోట వెలుగు.

అక్కడివారందరికీ కళ్లున్నాయి వాళ్ళకు చీకటంటే భయంలేదు

'వక్రించిన విస్తరి వాళ్ల' జీవితం.

ఒక్కటే ఒక్కటి. ప్రగాఢమైన నిశీథం, నల్లటి తెరలు దింపిన చీకటి వలయం. అక్కడక్కడా చిన్న చిన్న మిణుగురు వెలుగులు.

మిత్రమా!

శ్రీ వాడ్రేవు నారాయణమూర్తి

పరధ్యాన్న మెన్నటికీ
పనికిరాదు మిత్రమా
పరమంటే అసలులేని
పట్టీగా ఎంచుమా ౧
చదువుకునే లేతవేళ
జతలగుండె నప్పుడు
ముదముగొలుపు తలపులన్ని
ముళ్ళచాటు వెప్పుడు ౨
ఉద్యోగం కోసం, నీ
కూరూరూ యాత్రలు
మద్యంలా నిషేధించు
మలచిన విగ్రహములు ౩
నికరంగా మాట్లాడిన
నీ మీదే ఎండలు
మకరం కడకేగు క్రోతి
మరచిందట గుండెలు! ౪
ఏ కాస్త గృహముననో
ఏదోపనిచేయుట
ఏ కాస్తో పనగలిగిన
ఈ గుబ్బం కుంటుట ౫
ఎవరివద్ద ఎవరినలన
ఏ సిఫార్సు తెచ్చిన
చివరినరకు చూసేదొక
చింకి బుట్ట నాయన ౬
కదలించే ఊహలవడి
కదలలేని ఓడవు
ఎదురీదుచు గాలములకు
పోయవడే చేపవు ౭
వివాహ ప్రయత్నాలను
విడువలేరు పెద్దలు
నివారణోపాయమ్ములు
నిదురలేని రాత్రులు ౮
ఖరీదుగల నీ చదువుకి
కాగితమే సాక్ష్యము
నిరీక్షించు నీ వారికి
నీవే నిక్షేపము ౯
నీ తలలో ఆలోచన
నీలకడలిదాటిన
చేతిలోని ఒకపైసా
చెలరేపదే ఉప్పెన ౧౦
అరాజకము అకాలము
అతికష్టపు వచనము
సరాసరి ప్రయాణమెపుడు
సందేహ శకునము ౧౧
పదినుండీ నిన్నజూచి
పనియేమని అడిగిన
వెదకుకొనకనుడువ వలెను
వేపకాయలాగున ౧౨
మెదడులేని జీవియైన
మేత విలువ జూపును
పదనులేని కత్తి విరికి
పందలకును ఒడుగును ౧౩
నీవలనన్ మంచిపాల
నీరుచేరనీయకు
ఏ నృత్తిని జీవించిన
హెచ్చుతగ్గు లెంచకు ౧౪
పరధ్యాన్న మెన్నటికి
పనికిరాదు మిత్రమా.



రాజ్యంపిక్చర్స్‌వారి "హరిశ్చంద్ర"లో యస్. వి. రంగారావు, లక్ష్మీరాజ్యం